నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 19 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల నేపథ్యంలో సోమవారం నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు రాంనగర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, గోకుల్‌నగర్, స్కాలర్స్ స్కూల్ ఏరియా, కలెక్టరేట్ సబ్ స్టేసన్ రామాలయం 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ, సుబేదారి ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

అధ్యక్షుడు సుధాకర్

ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

టీయూడబ్ల్యూజే (హెచ్ 143) జిల్లా నూతన కమిటీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 19 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్ 143) జిల్లా నూతన కమిటీని యూనియన్ రాష్ట్ర కోశాధికారి, ఎన్నికల అధికారి యోగానంద్ ఆదివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా మస్కపురి సుధాకర్ (మహాన్యూస్ చీఫ్ బ్యూరో) ప్రధాన కార్యదర్శిగా అర్షం రాజ్‌కుమార్ (నమస్తే తెలంగాణ) కోశాధికారిగా పొగాకుల ప్రభాకర్ (ఆంధ్రజ్యోతి) ఉపాధ్యక్షులుగా శ్యాం, బుడిగె శ్రీనివాస్, కర్నాకర్, దుంపల పవన్, దేవేందర్, ప్రశాంత్, సదానందం, రంజిత్, సంయుక్త కార్యదర్శులుగా రాజేందర్, మైదం సుధాకర్, శ్రీనివాస్, ధన్‌రెడ్డి, ఆదర్శ్, కార్యవర్గ సభ్యులుగా సూర్యప్రకాశ్, రంజిత్, రాంబాబు, చేతి శ్రీనివాస్, రాజు, నరేందర్ ఎన్నికయ్యారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, సీహెచ్ సుధాకర్, తడక రాజ్‌నారాయణకు నూతన కమిటీ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి గ్రీవెన్స్ రద్దు

హనుమకొండ, జనవరి 19 : కలెక్టరేట్‌లో సోమవారం జరుగనున్న గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఉన్నందున గ్రీవెన్స్ రద్దు చేశామని, ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని కోరారు.

కిట్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

హసన్‌పర్తి, జనవరి 19 : కిట్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగమల్ల సుధీర్, ఉపాధ్యక్షులుగా బొక్క కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గుండమీది విజయ్, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శిగా యాదగిరి, గణేశ్, సుదర్శన్, డైరెక్టర్లుగా కుమారస్వామి, రమేశ్, రవికుమార్, ప్రభాకర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా పావుశెట్టి శ్రీధర్, సలహాదారులగా బోడ యుగేంధర్, సదానందం, సూరయ్య ఎన్నికయ్యారు.

రేషన్‌షాపు గన్నీ సంచులతో పట్టుబడిన పీడీఎస్ బియ్యం(ఫైల్)

లక్ష్మీగణపతి ఫంక్షన్ హాల్‌లో రేషన్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు (ఫైల్)

రైస్‌మిల్లర్ రేషన్ దందా..

- రేషన్ షాపుల నుంచే మిల్లర్‌కు చేరుతున్న బియ్యం
- చోద్యం చూస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

కమలాపూర్, జనవరి 19 : మండలంలోని సాంబశివ రైస్‌మిల్ యజమాని శ్రీనివాస్ దర్జాగా రేషన్ బియ్యం దందాకు తెరలేపాడు. పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం నేరుగా డీలర్లు రైస్ మిల్లర్‌కే అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ నెల 15న లక్ష్మీగణపతి ఫంక్షన్ హాల్‌లో 71క్వింటాళ్ల రేషన్ బియ్యం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకోవడంతో ఈ విషయం వెలుగుచూసింది. రేషన్ షాపులో ఉండాల్సిన గన్నీ సంచులతో పీడీఎస్ బియ్యం పట్టుబడడంతో డీలర్ల భాగోతం బట్టబయలైంది. కాగా, పట్టుబడిన రేషన్ బియ్యం ఏ రేషన్ షాపు నుంచి వచ్చినయ్? ఇక్కడికి ఎలా చేరినయ్ అని నిగ్గు తేల్చాల్సిన సివిల్ సప్లయ్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉండడంతో పోలీసుల దృష్టి పెట్టడంతో దందాకు ఇబ్బందిగా మారిందని, దీంతో ఠాణాకు మామూళ్లు ముట్టజెప్పుతున్నాడనే ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలోనే శ్రీనివాస్ రేషన్ దందాను కమలాపూర్ గ్రామశివారులోని తన ఫంక్షన్ హాల్‌కు మార్చారు. రైస్‌మిల్ వ్యాపారికి కమలాపూర్, జమ్మికుంట, పరకాల, నడికూడ, హసన్‌పర్తి, ఎల్కతుర్తి మండలాల నుంచి పలువురు పీడీఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడ్డ దాఖలాలు అనేకం ఉన్నాయి. అయినప్పటికీ సదరు మిల్లర్ ఈ దందా ఆపడం లేదు. గన్నీ సంచులతో పట్టుబడిన రేషన్ బియ్యంపై కలెక్టర్ విచారణ జరిపించి వ్యాపారి, రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ బియ్యం రీ సైక్లింగ్ చేస్తూ..

కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తూ సన్నబియ్యం పేరుతో పొరుగు రాష్ట్రాలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. రాత్రికి రాత్రే పీడీఎస్ బియ్యం మిల్లులో రీ సైక్లింగ్ చేసి సంచుల్లో నింపి సూపర్‌ఫైన్ బియ్యం పేరుతో అధిక రేట్లకు అమ్ముతున్నట్లు సమాచారం. వ్యాపారిపై పలుమార్లు కేసులు నమోదైనా మళ్లీ యథావిధిగా బియ్యం దందా చేస్తుండడం పరిపాటిగా మారింది.

ప్రభుత్వానికి కోటికిపైగా బకాయిలు..

కొనుగోలు కేంద్రాల నుంచి రబీలో కొనుగోలు చేసిన ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన రైస్ మిల్లర్ ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. ఇప్పటికి సుమారు రూ.కోటి 3లక్షల విలువైన బియ్యం బకాయిలు ఉన్నట్లు అధికారులు చెప్పారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ రామరాజు, ఇతర ప్రొఫెసర్లు, విద్యార్థులు

నిట్‌లో సైన్స్ కమ్యూనికేషన్స్‌పై వర్క్‌షాప్

హనుమకొండ చౌరస్తా, జనవరి 19 : నిట్ బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్, రాష్ట్రీయ ఆవిష్కార్ అభయాన్, స్కోప్ ప్రాజెక్టు, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిట్‌లో ఆదివారం సైన్స్ కమ్యూనికేషన్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఆచార్య ఆంజనేయులు సంధానకర్తగా వ్యవహరించిన కార్యశాలలో ప్రధానవక్తగా హాజరైన నిట్ ప్రొఫెసర్ రామరాజు జీవపరిణామ సిద్ధాంతం, సెన్స్ బయో మెటీరియల్స్ జన రేషన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డాక్టర్ రాములు జీవ పరిణామ సిద్ధాంతాన్ని రుజువులతో తెలియజేశారు. ఎన్విరాన్‌మెంటల్ సబ్ కమిటీ కన్వీనర్ కేబీ ధర్మప్రకాశ్ 'గో గ్రీన్ బ్రీతింగ్ టుమారో' అనే అంశంపై వివరించారు. మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో భాగంగా ఆచార్య రామరాజు, రిటైర్డ్ అటవీ అధికారి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం వర్క్‌షాప్‌కు హాజరైన వారి సందేహాలు నివృత్తి చేశారు. ప్రధాన కార్యదర్శి రామంచ భిక్షపతి, జిల్లా నాయకులు పరికిపండ్ల వేణు, సుమలత, వకుళాభరణం శ్రీనివాస్, వందన, సుమతి, ప్రభాకరాచారి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మర్యాల కృష్ణ

రాజ్యాంగం ప్రకారమే ఎస్సీ వర్గీకరణ ఆమోదించాలి

కాజీపేట, జనవరి 19 : రాజ్యాంగం ప్రకారమే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపాలని తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు మర్యాల కృష్ణ డిమాండ్ చేశారు. బాపూజీనగర్‌లో సంఘం కార్యదర్శి బండి విజయ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం ఎస్సీ వర్గీకరణను ఆపాలని కోరుతూ మాల కుల స్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల గణన పూర్తి చేసి పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించిన తర్వాతే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపాలన్నారు. మాల కుల సంఘం సభ్యులు పప్పుల గోవర్ధన్, సీహెచ్ కొమ్మాలు, కాందారి రాజమొగిలి, ఉగ్గుల భద్రయ్య పాల్గొన్నారు.

సహకారం పండగని నిరూపించిన కేసీఆర్

- ఆటో కార్మికులతో 30 ఏండ్ల అనుబంధం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జనవరి 19 : ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ వల్ల సహకార సంఘాలు నిర్వీర్యం అవుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ సహకారం దండగ కాదు పండగ అని నిరూపించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. అందులో భాగంగా అసంఘటిత కార్మికుల(ఆటో డ్రైవర్లు) ఐక్యత కోసం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం త్రిచక్ర పొదుపు అండ్ పరపతి పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్‌ను ప్రారంభించామని తెలిపారు. ఆటో కార్మికులతో తనకు 30 సంవత్సరాలుగా అనుబంధం ఉందన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సంఘం 4వ మహాసభను కో ఆర్డినేటర్ నేరెళ్ల రవీందర్‌రెడ్డి, అధ్యక్షుడు ఈసంపల్లి సంజీవ నిర్వహించారు. దాస్యం ముందుగా సహకార రంగం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందిన 105 మంది ఆటో కార్మికులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. అలాగే అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కరి కోసం అందరం అందరి కోసం ఒక్కరం అనే నినాదంతో త్రిచక్ర సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. నాడు కొద్ది మందితో ప్రారంభమైన సొసైటీలో ఇప్పుడు వేల మంది ఉన్నారని, సంఘం సంపద దాదాపు రూ.3.5 కోట్లకు చేరిందని తెలిపారు. సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో సంవత్సరం పాటు తన వేతనం అందజేసినట్లు చెప్పారు. సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులకు రుణాలు, బీమా, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు. ఆటో కార్మికులకు సొసైటీ ఆధ్వర్యంలో సులభంగా రుణాలు అందుతున్నాయన్నారు. కేసీఆర్ పాలనలో ఆటో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని, కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగమయ్యాయని విమర్శించారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ. 20లక్షల ఆర్థికసాయం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన ముగ్గురు సంఘ సభ్యుల కుటుంబాలకు (సభ్యునికి రూ.1లక్ష చొప్పున) రూ.3 లక్షల విలువైన బీమా చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ యాకూబ్ నాయక్, అధ్యాపకుడు రాజయ్య, త్రిచక్ర సంఘ ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్‌రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్లు కలకోట్ల జయరాం, బొల్లం సంజీవ, గుండా రమేశ్, సభ్యులు రవీందర్, చక్రపాణి, గణేశ్, దేవేందర్, సంజీవ, ప్రభాకర్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

హనుమకొండ, జనవరి 19 : ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామానికి చెందిన అంగడి వైశాలి హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ రెండో సంవత్సరం చదువుతున్నది. ఇటీవల వైశాలి తల్లి మరణించగా చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థినికి హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఆయన నివాసంలో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. మాజీ సర్పంచ్ మదాసి అరుణ–యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి, మాచర్ల సదానందం, రమ, స్వరూప, శారద పాల్గొన్నారు.

పేద విద్యార్థిని వైశాలికి ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కేయూ భూముల పరిశీలన

హనుమకొండ చౌరస్తా, జనవరి 19 : కాకతీయ విశ్వవిద్యాలయ భూముల పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ల్యాండ్స్ ఎంక్వైయిరీ కమిటీ ఆదివారం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించినట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి తెలిపారు. కేయూ పరిధిలోని కుమార్‌పల్లి, పలివేల్పుల, గుండ్ల సింగారం శివారుల్లో అధికారులు మార్క్‌చేసిన ప్రాంతాలను వారు పరిశీలించినట్లు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఎన్ వాసుదేవారెడ్డి, కమిటీ సభ్యులు టీ మనోహర్, వీ రామచంద్రం, సురేశ్‌లాల్‌తో పాటు బిల్డింగ్ డివిజన్ సిబ్బంది ఉన్నారు. అనంతరం హాస్టళ్లను పరిశీలించి బయోమెట్రిక్ విధానం పనితీరు తెలుసుకున్నారు.

నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, జనవరి 19 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు కార్యాలయంలో ఉదయం 11గంటలకు నిర్వహించనున్న గ్రీవెన్స్‌కు నేరుగా హాజరుకావొచ్చని చెప్పారు. అన్ని విభాగాల అధికారులు హాజరవ్వాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు.

క్రీడాకారులతో ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి

బల్దియా ఉద్యోగులకు క్రికెట్ పోటీలు

హసన్‌పర్తి, జనవరి 19 : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బల్దియా ఉద్యోగ సిబ్బందికి క్రికెట్ పోటీలను రెడ్డిపురం శివారులోని వీఎస్ఎస్ గ్రౌండ్‌లో ఆదివారం మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, మేయర్ సరదాగా క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో మున్సిపల్ సూపరింటెండెంట్ ఆనంద్ పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం

ఆత్మకూరు, జనవరి 19 : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ శిలఫలాకాన్ని ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు.

శిలాఫలాకాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

మానుకోటకు తరలివెళ్తున్న ఉద్యమకారులు

మానుకోటకు తరలిన ఉద్యమకారులు

శాయంపేట, జనవరి 19 : తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ పొడిశెట్టి గణేశ్ అన్నారు. ఆదివారం శాయంపేట నుంచి 'చలో మానుకోట జైత్రయాత్ర' కు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా శాయంపేట కూడలిలో ఆయన మాట్లాడుతూ.. 250 చదరపు గజాల స్థలంతో పాటు ఉద్యమకారుడికి రూ.25వేల పింఛన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఫోరం గౌరవాధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బలిజె నరసింహరాములు, గంట శ్యాంసుందర్‌రెడ్డి, టీయూఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు కొమ్ముల శివ, జిల్లా ఉపాధ్యక్షుడు గిద్దెమారి సురేశ్ పాల్గొన్నారు.

'లక్ష డప్పులు వెయ్యి గొంతుల' ప్రదర్శనను విజయవంతం చేయాలి

ధర్మసాగర్, జనవరి 19 : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించబోయే 'లక్ష డప్పులు వెయ్యి గొంతుల' భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ధర్మసాగర్ మాదిగ జర్నలిస్టులు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి హైదరాబాద్‌లో నిర్వహించబోయే భారీ సాంస్కృతిక ప్రదర్శనకు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కొండెటి శ్రీధర్, కాసిపేట లింగయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, మాజీ ఎంపీటీసీ రాజయ్య యాదవ్, మాజీ సర్పంచ్ కునూరు రాజు, రమేశ్, ప్రతాప్, లెనిన్, నిమ్మ సుదర్శన్‌రెడ్డి, బొడ్డు ప్రభుదాసు, మాజీ జడ్పీటీసీ బొడ్డు వాసు, వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో ర్యాలీలో పాల్గొన్న మిట్టపల్లి సురేందర్

సమాజ శ్రేయస్సే లక్ష్యంగా వ్యాపారం చేయాలి

కాజీపేట, జనవరి 19 : యువత వినూత్న ఆలోచనలతో సమాజ శ్రేయస్సే లక్ష్యంగా వ్యాపారాలపై దృష్టి సారించాలని బాలవికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి పిలుపునిచ్చారు. ఫాతిమా నగర్‌లోని బాల వికాస ట్రైనింగ్ సెంటర్‌లో ఆదివారం వ్యక్తిత్వ వికాసంపై రాష్ట్రస్థాయి యువజన మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సామాజిక మాధ్యమాల వినియోగంతో తమలోని ప్రతిభను సక్రమ మార్గంలో పెట్టి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. లూర్దు మర్రెడ్డి మాట్లాడుతూ.. జన వికాస సహకారంతో చదువుకుంటున్న ప్రతి ఒక్కరూ ఉన్నతస్థానానికి చేరి ఇతరులకు ఉపయోగపడినప్పుడే జన వికాస లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఏడుకొండలు, బాల వికాస ప్రోగ్రాం మేనేజర్లు లత, సునీత, ప్రోగ్రాం ఆఫీసర్లు మంజుల, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సింగారెడ్డి శౌరి రెడ్డి

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడిపై ఫిర్యాదు

దామెర, జనవరి 19 : మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై పులుకుర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు రవికుమార్ ఆదివారం దామెర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను చంపుతానని బెదిరించిన రామ్మూర్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేల్పుల రాజ్‌కుమార్, నక్కల రాజేందర్, ఆకునూరి శరత్, ఆరెళ్ల ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

రామ్మూర్తిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★60 రకాల వెజ్ & నాన్‌వెజ్ పచ్చళ్ళు కిరాణా షాపులకు, కర్రీపాయింట్లకు, బేకరీషాపులకు, హోటల్స్‌లకు సప్లై చేయడానికి బైక్ కలిగిన యువకులు మండలానికి ఒకరు కావలెను. సెల్ : 8143909459
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు కసరత్తు

- గ్రామాల్లో సర్వేతో పనుల గుర్తింపు
- కొన్ని పల్లెల్లో గ్రామ సభలు పూర్తి
- మార్చి 31వ తేదీ వరకు గడువు

ఆత్మకూరులో గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

హనుమకొండ, జనవరి 19 : జిల్లాలో రానున్న ఆర్థిక సంవత్సరానికి గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికలకు కసరత్తు చేస్తున్నారు. ప్రిపరేటరీ సర్వేతో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు, మౌలిక వసతుల గుర్తింపులో అధికారులకు నిమగ్నమయ్యారు. ఇందుకుగాను గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని పల్లెల్లో గ్రామ సభలు పూర్తయ్యాయని, మార్చి 31వ తేదీ వరకు గడువు ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. డ్రైనేజీ, పారిశుధ్యం, సీసీ రోడ్డు పనులు చేపట్టారు. నెలనెలా నిధులు రావడంతో అభివృద్ధి పనులు వేగంగా జరిగేవి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిధులు సమయానికి రాకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు పోను మిగిలిన పనులతో పాటు రాబోయే ఆర్థిక సంవత్సరంలో ప్రజలకు అవసరమయ్యే పనుల గుర్తింపుపై అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో ప్రధానంగా రోడ్లు, పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. ప్రిపరేటరీ సర్వేలో గుర్తించిన పనులు గ్రామ సభల్లో ఆమోదం పొందిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ అంతా మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్‌ను సంప్రదించగా, గ్రామ స్థాయిలో పనులు గుర్తించేందుకు ప్రపరేటరీ సర్వే చేస్తున్నామని తెలిపారు.

డంపింగ్ యార్డుతో భవిష్యత్ అంధకారం

మడికొండ, జనవరి 19 : డంపింగ్ యార్డ్‌తో భవిష్యత్‌లో మడికొండ అంధకారంగా మారుతుందని ఫోరం ఫర్ బెస్ట్ సొసైటీ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరి సుధాకర్ అన్నారు. మడికొండలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నిర్మూలన సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. యార్డు నుంచి వెలువడే రసాయనాల పొగతో తీవ్ర శ్వాస కోశ వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. నగరం నుంచి సేకరించి తరలించే చెత్తను తీసుకురావడాన్ని ముందుగా నియంత్రించుకోవాలని, డంపింగ్ యార్డు తొలగించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణ కోసం 25మందితో అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం, శాంతియుతంగా బంద్ పాటించడం, రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు చేపట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన అడ్‌హక్ కమిటీ సభ్యులు

రైల్వే కార్మికుల క్రీడలు ప్రారంభం

కాజీపేట, జనవరి 19 : కాజీపేట రైల్వే స్టేడియంలో సికింద్రాబాద్ రైల్వే డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న రైల్వ